ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం | 09 మే, 2024 | పేజీలు : 07

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/రేగోడు:** కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రేగోడు లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం రేగోడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేగోడు చౌదర్పల్లి చెరువులకు మంజీరా నీరు తెప్పిస్తామన్నారు. మంత్రి సమక్షంలో రేగోడు మండలంలోని చౌదర్పల్లి, లింగంపల్లి, సిందోల్ , కొండాపూర్, వెంకటాపూర్, గ్రామాల చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావ్, మాజీ పిఎస్ చైర్మన్ శ్యామ్ రావు, కోఆప్షన్ చోటిమియా, నాయకులు పాల్గొన్నారు..

ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు

# పోలీస్ శాఖ సిద్ధం




ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ జిల్లా పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం అయ్యారు. ఈ సమావేశం లో జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించవలసిన విధులు, బాధ్యతలు గురించి సమీక్షా నిర్వహించారు. ఎన్నికలకు ముందు 72 గంటల నుండి చేయవలసిన కాసరత్తుల గురించి అధికారులకు వివరించారు. ఎన్నికల ప్రక్రియ మొదలయినా సమయం నుండి బాలట్ బాక్సులు సంరక్షణ, కౌంటింగ్, ఫలితల వెల్లడి వరకు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ నిర్వహణకు ఆటంకాలు లేకుండా ఉండేలా పోలీసు సిబ్బందిని నియమించాలని అన్నారు. ఓటింగ్ కు అవసరమయ్యే సామాగ్రి పోలింగ్ కేంద్రాలకు చేర్చేలా బందోబస్తు చేపట్టలన్నారు. పోలింగ్ తో పాటు ఈవీఎంల భద్రత, ఓట్ల లెక్కింపు రోజున కట్టుదిట్టమైన భద్రత కల్పించేలా పోలీస్ శాఖ కార్యాచరణ గురించి వివరించారు. జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలను పోలీస్ శాఖ గుర్తించిందని గతంలో ఎన్నికల సందర్భంగా జరిగిన గొడవల దృష్ట్యా వీటిని ఎంపిక చేశారు. ఆయా కేంద్రాల పై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. రౌడీలు పాత నేరస్తులు గొడవలకు పాల్పడే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చి తహశీల్దారుల ఎదుట వారిని బైండోవర్ చేయాలాన్నారు. నిత్యం వారి కదలికల పై దృష్టి సారించాలని అన్నారు. స్థానిక సీఐలు, ఎస్సైలు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ

తరువాయి 7లో



పోస్టల్ బ్యాలెట్ వినియోగం

# 10 వరకు పొడిగింపు




కలెక్టర్ భవేష్ మిశ్రా

**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి ప్రతినిధి :** పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10 వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ఈ నెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఉన్న తేదీని మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా కేంద్రంలోని జడ్పి ఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూతులో విధులు కేటయించిన సిబ్బంది 10 వ తేదీ వరకు కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. ఎప్పటిలాగే ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బాలేట్ వినియోగానికి అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆయా శాఖల పరిధిలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవాలని అన్నారు. అధికారులు సిబ్బంది పోస్టల్ బాలెట్ వినియోగంపై ఫోకస్ చేయాలని ఆయన పేర్కొన్నారు. విధుల నిర్వహణలో ఉల్లంఘన జరిగితే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951,u/s 134 ప్రకారం క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పోస్టల్ బాలేట్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్, విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల సంఘం ఉత్తర్వులు మేరకు యధా విధిగా విధులకు హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు.

7,8 తేదీలలో సిబ్బందికి

# అదనపు పోలింగ్ శిక్షణ



కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః** ఎన్నికల నిర్వహణ కోసం అదనపు పోలింగ్ సిబ్బందికి ఈ నెల 7,8 తేదీలలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికల సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి అన్నారు. జహిరాబాద్ నియోజకవర్గ పరిధి లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో అదనపు పోలింగ్ సిబ్బందికి ఈ నెల 7,8 తేదీలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13. జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం మాక్ పోలింగ్ నిర్వహణ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో తరచూ వచ్చే సమస్యలు వాటి పరిష్కార మార్గాలు ,వివి ప్లాట్లు సీలింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల సీలింగ్ తదితర అంశాలపై ఎన్నికల సిబ్బందికి రెండు రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణను ఎన్నికల సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఏవైనా సందేహాలు వస్తే మాస్టర్ ట్రైనర్లు ,ట్రైనర్లను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలి అన్నారు. 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెతిత్తే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలన్నారు. శిక్షణ కార్యక్రమానికి ఎన్నికల విధులకు నియమించిన అదనపు పోలింగ్ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం



వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావిణ్య

**ప్రజాపక్షం/వరంగల్:** ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తి చేసి మే 13వ తేదిన ఎన్నికల నిర్వహణకు అన్ని విధాల సర్వసన్నద్ధం కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు కీలక ఆదేశాలు జారీ చేశబూరు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలింగ్‌కు 72గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ప్రతి నియోజకవర్గంలో బిఎల్ఓల ద్వారా ఓటర్ల సమాచార స్లిపుల పంపిణీ పూర్తి కావాలన్నారు. 13వ తేదిన జరిగే ఎన్నికల నిర్వహణకు ఈనెల 12వ తేదిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల్లో చేసే ఏర్పాట్లను అంశాల వారీగా ఈసందర్భంగా రిటర్నింగ్ అధికారులు సమీక్షించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్లాన్ , పార్కింగ్ ప్లాన్ ప్రణాళిక బద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్ఓలతో కూడిన హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటుచేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు పోలింగ్‌కు ఒక రోజు ముందే క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో వసతులను చూసుకోవాలన్నారు. ప్రతి 20 పోలింగ్ కేంద్రానికి ఒక అధికారిని, అసెంబ్లీ సెగ్మెంట్‌కు జిల్లా స్థాయి అధికారిని నియమించి, పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఓటర్ల నమోదు శాతం నివేదిక పంపించాలన్నారు. పోలింగ్‌కు ఒక రోజు ముందు పోలింగ్ అధికారులు, సిబ్బంది కేంద్రాలకు చేరుకునేలా చూడడంతో పాటు వారికి వేసవి దృష్ట్యా తగిన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈసమావేశంలో జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే, కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, సహాయ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, వెంకటేష్, సీదమ్ దత్తు, మంగీలాల్, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరోగమన దిశలో మోడీ ఆర్థిక విధానాలు



ప్రజాపక్షం/హన్మకొండటౌన్: పది సంవత్సరాల కాలంలో పేదల వ్యతిరేఖ ఆర్థిక విధానాలు అమలు పరిచిన మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేఖించాలని ప్రముఖ సామాజిక వేత్త, ఆర్థిక విశ్లేషకులు, తెలంగాణ పీపుల్ జాక్ రాష్ట్ర స్టీరింగ్ కమిటి సభ్యులు ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ అన్నారు. తెలంగాణ పీపుల్స్ జాక్ కరపత్రాన్ని బుధవారం హన్మకొండలోని ఆయన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణతో పాటు తెలంగాణ పీపుల్స్ జాక్ కో కన్వీనర్ బి.రమాదేవి, జె.కళ, సీఎంఎస్ అర్జున్, అంబేద్కర్, యువజన సంఘం నాయకులు జయంత్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ మోడీ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్విస్ బ్యాంకులలో ఉన్న లక్షల కోట్ల రూపాయల నల్ల ధనాన్ని తెచ్చి దేశంలోని పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో వేస్తానని చెప్పారని అన్నారు. కానీ నేటికి కూడా ఒక్క రూపాయి కూడా పేదల బ్యాంకు ఖతాలో వేయలేదని, ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని వాగ్దానం చేసిన మోడీ నేటికి పది లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య ప్రపంచంలో ఎక్కడా కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలలో 30 లక్షలవ ఉద్యోగాలు మూలుగుతున్నప్పటికి అవి భర్తీచేయ కుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో 400 సీట్లు ఇవ్వాలని ప్రజలను అభ్యర్థిస్తు న్నారు..కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 273 సీట్లు మాత్రమే సరిపోతాయని, 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మార్చి పేద ప్రజల రిజర్వేషన్లు తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మార్చి వేస్తారని,నియంతృత్వ పాలన అమలు చేస్తారని అన్నారు. తెలంగాణలో ప్రజలు ఎంతో కష్టపడి ఒక నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆ ప్రభుత్వానికి మరింత జవసత్వాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థులందరినీ గెలిపించి రాష్ట్ర ప్రభు త్వాన్ని బలోపేతం చేసి కేంద్రంలో కూడా నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశలో ఓట్లు వేలని ప్రజా తెలంగాణ పీపుల్ జాక్ కోరుతున్నదని అన్నారు.

## సుధీర్‌కుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/హసన్‌పర్తి: 66వ డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కు మార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమో హన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్, ఇందిరా కాలనీ, విజయ గార్డెన్స్‌లోని ప్రతీ గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీల్లో సరైన అభ్యర్థి లేక బీఆర్ఎస్ నుంచి వచ్చిన వలస ద్రోహులకు టికెట్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్న పార్టీలను, కబ్జా కోర్లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ మన ఉద్యమకా రుడు, రామబాణమైన పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/రాయపర్తి: మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మనుమరాలు గబ్బెట పన్ని పుట్టిన రోజు వేడుకలలో బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్విని రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఉల్లెంగల యాదగిరి, మచ్చ నిలయ్య, లేతకుల యాదవ రెడ్డి, మల్యాల నర్సింహామూర్తి, కోతి కళ్యాణ్, ఎల్లారెడ్డి, చిర్ర శ్రీధర్, చెడుపాక యాకయ్య, చిర్ర రామ్మూర్తి, సత్తూరి నాగరాజు, కందుకూరి రవి, జలగం యాకయ్య, దేవవత్ రామ, గాడిపెల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యా యత్నం




ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని కాళేశ్వరం పుష్కర ఘాట్ గోదా వరి తీరం వద్ద బుధవారం ఓ మహిళ పురుగుల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్ప డింది. స్థానికుల సమాచారం మేరకు కాళే శ్వరం ఎస్ఐ భవానీ సేన్ ఆధ్వర్యంలో పోలీ సులు ఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే నురుగులు కక్కుతూ అపస్మారక స్థితికి చేరు కున్న ఆమెను ఎడ్ల బండి ద్వారా ఒడ్డుకు చేర్చారు. ఇదిలా ఉండగా మహిళకు సంబం ధించిన ఎలాంటి ఆధారాలు లభించకపోవ డంతో మొదట గుర్తు తెలియని వ్యక్తిగా భావిం చిన పోలీసులు అనంతరం ఆమెను మహారాష్ట్ర లోని సరిహద్దు సిరొంచా తాలూకా పోచంపల్లి గ్రామానికి చెందిన రామక్క బజారి మహిళగా గుర్తించినట్లు ఎస్ఐ భవానీ సేన్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



ప్రజాపక్షం/తొర్రూరు : దేశం అభి వృద్ధి సాధించాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తొర్రూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ అన్నారు. బుధవారం తొర్రూరు పట్ట ణంలోని 14వ వార్డులో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభు త్వాలు పది సంవత్సరాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి తమ స్వంత ఖజానాలను నింపుకున్నారని, ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసు కవచ్చారని, కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నదన్నారు. జరగ బోయే ఎంపి ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావాలన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో అధికారం చేపట్టడం ఖాయమని, దేశాన్ని పురోభివృద్ధి వైపు నడిపించేందుకు రాహుల్ గాంధీ కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. వరం గల్ ఎంపి స్థానం నుండి కడియం కావ్యను అధిక మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో తిరుపతి రెడ్డి, తొర్రూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రామచం ద్రయ్య, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెదగాని సోమయ్య, బాపు రెడ్డి, రఘునాథరెడ్డి, రమేష్, ఆదిత్య,. సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ : మండలంలోని అమ్మాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం వీరారెడ్డి, మాజీ ఎంపిటీసీ దొనుక ఉప్పలయ్యలు మాట్లాడుతూ తెలంగాణలో బిఆ ర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే ఎంతో అభివృద్ధి సాధించామని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫ లమైందన్నారు. సకాలంలో రైతు బంధు, రైతు భీమా, పెన్షన్లు, 24 గంటల కరంటు సరఫరా అందేవని, కాంగ్రెస్ పాలనలో ఇవేమి లేవన్నారు. ప్రజా సంక్షేమం జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యమని, వరంగల్ ఎంపి అభ్యర్థి సుదీర్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈప్రచారంలో సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రారావు, గూడెల్లి ఎల్లయ్య, గుంటుక వెంకటేష్, శ్రీకాంత్, రాంబాబు, సైదులు, యాకసోములు, మార్క శ్రీనివాస్, బాషు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విస్తృత ప్రచారం

ప్రజాపక్షం/గోవిందరావుపేట: బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కవిత గెలుపు కోసం మండలంలోని దుంపల్లిగూడెం బిఆ ర్ఎస్ అధ్యక్షుడు లకావత్ నరసింహానాయక్ ఆధ్వ ర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా దంపలగూడెం గ్రామంలో రైతులను, హామాలీ లను కలిసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎంపి అభ్యర్థి కవితకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించా లని బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న అన్ని నాళ్ల రైతులకు నీటికి, కరెంట్‌కు ఎలాంటి కొదువ లేకుండా ఉన్నదని మరలా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే రైతులకు అన్ని విధాల మేలు జరుగుతుందని రైతులతో హమాలీ కూలీలతో అన్నారు. మంగళవారం కురిసిన వర్షాలకు తడిసి ముద్ద యిన ధాన్యాన్ని కార్యకర్తలతో రైతుల దగ్గరికి తిరు గుతూ రైతుల బాగోగులను తెలుసుకుంటు కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు దిగాలు చెందద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, చందులాల్, గొల్లల నర్సిరెడ్డి, అజ్మీర సురేష్, సిహెచ్ ఐలయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/కాళేశ్వరం: త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ పేర్కొన్నారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగెపల్లి గ్రామంలో బుధ వారం కాళేశ్వరం ఎస్ఐ భవాని సేన్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో స్థానికులతో కలిసి అవగాహన సమావేశం నిర్వహించారు. వన్య ప్రాణుల కోసం అటవీ ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు అమ ర్చిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

## అధికారం కావాలి...అభివృద్ధి ఏది?

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః దాదాపు 15 నుండి 20 సంవత్సరాల నుండి ఏ పార్టీ ఫామ్‌లో ఉంటే ఆ పార్టీలో చేరుతున్నారు రాజకీయ నాయకులు ఎంపిగా గెలిచిన అనంతరం ఓటర్లను మరిచిపోతు న్నారు. అభివృద్ధిని మరిచిపోతున్నారని జిల్లా ప్రజలు అనుకుంటున్నారు. ప్రజలను మోసం చేస్తున్నారని కానీ అభివృద్ధి ఇంత వరకు ఏమి జరగలేదని ఎంపిలు ఎన్ని కల సమయంలో ప్రజలకు కనబడుతారు కానీ అభివృద్ధి కొరకు ఎలాంటి నిధులు లేకుండా గ్రామాల అభివృద్ధి కూడా చేయకుండానే ఉంటారు. పార్టీలు మారక ముందు ఒక పార్టీని విమర్శిస్తూ ఉంటారు కానీ రాజ కీయ నాయకులు విమర్శించిన పార్టీలోకే మరల సీటు ఇవ్వగానే అదే పార్టీలో చేరుతారు. ఇది ఎక్కడి రాజ కీయం ప్రజలను మోసం చేసిన పదవుల కొరకు పార్టీ మారుడా అని ప్రజలకు ప్రశ్నగా మారిందని సమా చారం. ఏ పార్టీ నాయకుడైన పదవుల కొరకు వారి స్వార్థం కొరకు అధికారంలోకి వస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద కుటుంబాలను మరిచిపోయి వారి స్వంత ప్రలోభాలకు పాటుపడతారు కానీ ఓటు వేసి గెలిపించిన ప్రజలను మాత్రం చూడరని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్టీలో విమర్శించే నాయకులే విమర్శించే పార్టీలో చేరి ఇంకో పార్టీని విమర్శిస్తూ ప్రచారం చేస్తున్నారు.

అది జిల్లా ప్రజలకు అందరికి తెలిసిన విషయమే కానీ ప్రతి ఒక్క ఓటరు ఓటు ఎవరికి ఒకరికి వేయాల్సింది అందువలన సరైన నాయకుడు లేక పోవడం వలన గెలిచిన నాయకులు మాత్రం అభివృద్ధి చేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఎంపిగా గెలిచిన అభ్యర్థి గ్రామాల అభివృద్ధి కొరకు స్వంత ప్రలోభాలకు పాటుపడకుండా న్యాయమైన రీతిలో అభివృద్ధి చేయాలని ములుగు జిల్లా ప్రజలు ప్రజలు అంటున్నారు.

## కాంగ్రెస్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/తొర్రూరు : వచ్చే పార్లమెంటు ఎన్ని కలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపిం చాలని సిపిఎం మహబాదు జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లా డుతూ కేంద్రంలో మాయ మాటలతో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ పేద మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతును బాగు చేసినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈసమావే శానికి సిపిఎం మండల కార్యదర్శి ఎండి యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, జమ్ముల శ్రీనివాస్, సోమిరెడ్డి, స్వామి, దర్గయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, యాకయ్య, సుధాకర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే చేరికలు



ప్రజాపక్షం/నెక్కొండః కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం తోనే ఇతర పార్టీల నుండి చేరుతున్నారని నర్సం పేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధ వారం నెక్కొండ మండలంలోని కస్నా తండ నుండి మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు 40 గిరిజన కుటుంబాలు బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో భాను, రవి, మాజీ సర్పంచ్ బానోత్ బాలాజీ, మాజీ సర్పంచ్ తేజావత్ తులసిరామ్, మాజీ ఉపసర్పంచ్ చిన్న రజిత, మాజీ వార్డు సభ్యురాలు చెరకుల కౌసల్య, వార్డు సభ్యురాలు సుశీల, బద్రు, కోఆప్షన్ వీరితో పాటు 40 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజి తరెడ్డి, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి తక్క ళ్ళపల్లి రవీందర్‌రావు, నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్, నెక్కొండ మండల పార్టీ అధ్య క్షుడు బక్కి అశోక్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు ఆధ్వ ర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహి చారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశా నుసారం ప్రచారం నిర్వహిస్తూ, సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన అభి వృద్ధి పనులు జెరాబాద్ ఎంపీ అభ్యర్థి గెలిపిస్తా యని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వడ్ల రమేష్ తలారి సురేష్, కిరణ్ పాల్గొన్నారు.

## గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు..



ప్రజాపక్షం/మనోహరాబాద్: బిఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఆశీర్వ దించి భారీ మెజారిటీతో గెలిపించాలని కూచారం గ్రామ అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్ అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లోని కూచారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి బుధవారం ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచార కార్య క్రమం నిర్వహించారు. వారు ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారి టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ నాయకులు నాయని ఉదయి రంజన్ గౌడ్, నందు గౌడ్, మంగ్యా నాయక్, కృష్ణ, యాదగిరి, ప్రేమ్, మురళి, రమేష్, నరేష్, రాజు, శ్రీను, మధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం




ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతిని- ధిః ములుగు జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం బుధవారం ప్రారంభించారు. డిగ్రీలో ప్రవేశానికి దోస్త్‌కు సంబంధించి ఏమైనా సాంకే తిక సమస్యలు తలెత్తితే విద్యార్థులు కళాశాల దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌కు వచ్చి పరిష్కారం పొందాలని, అదేవి ధంగా విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ కూడా చేయాలని, గత శుక్రవారం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం, రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి డిగ్రీలో ప్రవేశానికై దోస్త్ నోటిఫికేషన్‌ను విడుదల చేసి నట్లు తెలిపారు. హెల్ప్‌లైన్ సెంటర్‌కు కళాశాల అర్థ శాస్త్ర అధ్యాపకుడు ఎం వెంకన్న కోఆర్డినేటర్‌గా (9912129128), టి శ్రీను టెక్నికల్ అసిస్టెంట్‌గా (9963311952), హట్కర్ రమేష్ సపోర్టింగ్ స్టాఫ్‌గా (9550965334) వ్యవహరిస్తారన్నారు. ఈ సదావకా శాన్ని వినియోగించుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజ నీలత, అధ్యాపకులు ఎం వెంకన్న, డాక్టర్ అనిల్‌కు మార్, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ శంకర్, డాక్టర్ విజిత, తేజోలత, టి శ్రీను, మహమ్మద్ మౌలానా, హెచ్ రమేష్, ఎస్ రమేష్, రామచంద్రం, లక్ష్మి, షరీఫా, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి




ప్రజాపక్షం/వాజేడుః కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్‌ను అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతి థిగా మాట్లాడుతూ గెలుపు ఎలాగో కాంగ్రెస్ పార్టీదే కానీ మెజార్టీ అత్యధికంగా సాధించాలని ఆయన అన్నారు. పోదెం వీరయ్య, తెల్లం వెంకట్రావులు ఇద్దరు కూడా సమన్వయంతో పనిచేసి భద్రాచలం డివిజన్‌లో అన్ని నియోజకవర్గాల కంటే అత్యధిక మెజార్టీ తీసుకు రావాలని కోరారు. భద్రాచలం నియోజకవర్గంలో ఉన్న టువంటి సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో అటవీ శాఖ చైర్మన్ మాజీ ఎంఎల్ఎ పోదెం వీరయ్య, భద్రా చలం నియోజకవర్గం ఎంఎల్ఎ తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్, తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ చేరిన బిఆర్ఎస్ నేతలు పార్లమెంట్ ఎన్నికల నేప థ్యంలో వాజేడు మండలంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో వాజేడు మండలం బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చెన్నం ఎల్లయ్య చేరారు. అదేవిధంగా రాంపురం గ్రామానికి చెందిన 15 మంది బిఆర్ఎస్ పారీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# విద్యార్థులు నూతన సాంకేతికను పెంపొందించుకోవాలి




ప్రజాపక్షం/ నర్సంపేట : విద్యార్థులు నూతన సాంకేతికను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, టాస్క్ ట్రైనర్ కదారి రసజ్ఞలు అన్నారు. నర్సంపేట మండలంలోని లక్నే పల్లి గ్రామ శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఈ (ఏఐఅండ్ ఎంఎల్) డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హెచ్‌టిఎంఎల్, సిఎస్ఎస్, జావా స్క్రిప్ట్ పై మూడు రోజుల శిక్షణ శిబి రాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుత సాఫ్ట్ వేర్ రంగంలో వస్తున్న మార్పు లకు వివరిస్తూ కొత్త టెక్నాలజీలు నేర్చుకోవాలని ఆవశ్య కతను ఎంతైనా ఉందన్నారు. సాంకేతి రంగాల్లో నూతన టెక్నాలజీని పెంపొందించుకుంటేనే ఆయా రంగాల్లో రాణించేందుకు ఎంతో దోహదం చేస్తుంద న్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హరిహ రన్, విభాగాధిపతి విజయకుమార్‌రెడ్డి, టిఅండ్‌పి విభా గాపు సిబ్బంది, పరిపాలనాధికారి సురేష్, అధ్యాప కులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/గజ్వేల్: గజ్వేల్ మండల పరిధి లోని పిడిచేడ్ గ్రామంలో బుధవారం జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ రూపొందించిన కరపత్రాలు ఇంటింటికి పంచ డంతోపాటు గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలను చైతన్యం చేశారు. ఆలగే ఆరు గ్యారంటీల అమలు పేరిట ప్రజ లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ అంటేనే కరువు, కష్ట కాలమని గుర్తు చేస్తూ తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలు పునరావృతమైనట్లు స్పష్టం చేశారు. అంతేకా కుండా ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన కలిగిన వెంక ట్రామిరెడ్డిని గెలిపిస్తే ఆయన నిరంతరం అందుబా టులో ఉండి సేవలందించడంతోపాటు రూ.100 కోట్ల వ్యయంతో సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పిట్ల స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు పసులాది రమేష్, వార్డు మెంబర్లు బక్కాయి స్వామి, పంగ రాజు, నాయ కులు బాలమల్లు, బక్కాయి నిలయ్య, పంగ నర్సింలు, ఉషగారి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



ప్రజాపక్షం/ఖానాపూర్‌ః మండలంలోని కొత్తూరు గ్రామం నుండి 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శాఖమూరి హరిబాబు సమక్షంలో కాంగ్రెస్ కండువా పార్టీలోకి ఆహ్వానించారు. జాటోత్ వస్రం జాటోత్ బద్రు, జాటోతు ఒక్క, అజ్మీరా శ్రీను, ఆంగోతు రాజు, భూక్యా యాకయ్య, జాటోతు వెంకటే శ్వర్లు, అజ్మీర సంపత్, జాటోతు వినోద్‌కుమార్, గుగులోత్ యాకూబ్ చేరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు ఎర్ర జగన్మోహన్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, అధ్యక్షుడు జాటోత్ నరసింహానాయక్, అజ్మీర రాజునాయక్, మాజీ వార్డు నెంబర్ జాటోతు బాలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్



ప్రజాపక్షం/ములుగుజిల్లాప్రతినిధిః కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరందు కుంది. మంత్రి సీతక్క, కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు పైడాకుల అశోక్‌ల ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాహుల్‌గాంధీకి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఆరుగ్యా రంటీ అమలులో కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక చొరవ తీసుకొని అమలు పరుస్తుందని, దేశాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్నాయి గూడెం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్ చార్జి జాడి రాంబాబు, జడ్పిటిసి నామకరం చందు గాంధీ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, బిసి సెల్ మండలాధ్య క్షుడు గద్దం నగేష్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి



ప్రజాపక్షం/నెక్కొండః రాజ్యాంగ పరిరక్షణ కోసం సమాన అవకా శాల కోసం దేశంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాల్సిన అవసరం, ఆవ శ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జన సమితి రాష్ట్ర ఉపాధ్య క్షులు అంబటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మానుకోట కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం నెక్కొండ మండ లంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో అంబటి శ్రీను మాట్లా డుతూ తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తూ తనకు అనుకూలంగా మలు చుకొని ఓట్లు దండుకోవాలని చూస్తున్న వ్యక్తులకు పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాక్కి అశోక్, తెలంగాణ జన సమితి జిల్లా అధ్య క్షుడు జావిద్, టిజెపిసి రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, తెలంగాణ ఉద్యమ నేత సాంబరాతి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



ప్రజాపక్షం/నెక్కొండః రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై భారత రాష్ట్ర సమితి నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతున్న దని టిపిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దళితులు భారత రాష్ట్ర సమితి పట్టణ మాజీ కార్యదర్శి తాటికాయల యాకయ్య తన అనుచ రులు కనకం రాజేందర్, కందిక ధర్మతేజలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణాధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి




ప్రజాపక్షం/నర్సాపూర్ : రేపు జరగబోయే రాహుల్ గాంధీ భారీ బహిరంగ సభనుపమమ విజయవంతం చేయాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. నర్సాపూర్ లో నిర్వహించే బహిరంగ సభ స్థలాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ రేపు నర్సాపూర్ వస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు మధ్యాహ్నం 3 గంటల వరకు సభ స్థలానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా అంటే రాహుల్ గాంధీకి ఎంతో గౌరవమని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ మెదక్ ఎంపీగా గెలిచి ప్రధాని మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం బిసి బిడ్డ నీలం మధును ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంచినందున ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధును భారీ మెజార్టీ గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యేలు మదన్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, కేరళ ఎంపీ కే సురేష్, నాయకుడు శేష సాయి రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళ నాయకురాలు సుహాసిని రెడ్డి కరుణాకర్ రెడ్డి, నవీన్ గుప్తా, మండల నాయకులు, కార్యకర్తలు ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరందుకున్న కాంగ్రెస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఉదయం నుండే ఓటర్ల ఇంటి వద్దకు ఓట్లు అడుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరిస్తూ పార్టీ నాయకులు మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం ప్రచారం ముమ్మరం చేశారు. బుధవారం తిగుల్, వట్టిపల్లి, అలీరాజ్‌పేట, లింగారెడ్డిపల్లి, వెంకటాపూర్, బస్వాపూర్, జగదేవ్‌పూర్,మునిగడప, మాందాపూర్, గొల్లపల్లి, అన్నంతసాగర్, పలుగుగడ్డ, తిమ్మాపూర్, రాయవరం, తిమ్మాపూర్, దౌలాపూర్, చాట్లపల్లి గ్రామాలలో మాజీ సర్పంచ్‌లు, ఎంపిటీసిల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## కరెంట్‌షాక్‌తో వ్యక్తి మృతి



ప్రజాపక్షం/దుబ్బాక: కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దచీకోడు గ్రామంలో చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం...పెద్దచీకోడు గ్రామానికి చెందిన ఒడ్డె వల్లెపు రాములు(55) గ్రామంలో నూతనంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. ప్రతి రోజులాగే గోడలకు నీళ్లు పట్టే క్రమంలో కరెంట్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ బిఆర్ ఎస్ నాయకులు బుధవారం మండలంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మండలంలోని కొత్తపేట, లింగారెడ్డిపల్లి, చాట్లపల్లి, ధర్మారం గ్రామాలలో మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిక

ప్రజాపక్షం/దుబ్బాక: దుబ్బాక మండలం రఘోత్తంపల్లి గ్రామానికి చెందిన పొలబోయిన బాస్కర్ బిజెపికి రాజీనామా చేసి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బాస్కర్‌కు గులాబీ జెండా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ నారాగౌడ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌లోకి వలసల బాట



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల కేంద్రానికి చెందిన ఉమ్మడి మండలాల మాజీ సర్పంచ్ల పోరం అధ్యక్షుడు, కొమ్మాట సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిన్న పైడి శ్రీనివాసరెడ్డి తో పాటు సుమారు 40 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తకు గుర్తింపు లేకుండా పోయిందన్నారు. మెదక్ యువ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్పార్టీ ఆరు గ్యారెంటీల ను అమలు చేసి తీరుతుందని వారు అన్నారు. వచ్చే ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి మాట నిలుపుకుంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ రవీందర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మాట సుధాకర్, తీగల రాజేందర్ గౌడ్, నాగిరెడ్డి,జితేందర్, రాములు,విభూది గంగరాములు,కాశిరాం,పోచయ్య, వజ్జ కొమురయ్య, కొమురయ్య కనకయ్య, పరశురాములు, కొమ్మాట రాజు లక్ష్మణ్, ఏసు, గరుగుల ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట్ మండల కేంద్రంలో వేసవి కాలంలో పెద్దలు, పిల్లలు యాత్రలు, విందులు, విలాసాలకు పరిగెత్తే ఆలోచనలు పక్కన పెట్టి ఆరోగ్యం పై దృష్టి పెట్టారు. ఆరోగ్యమే మహాభాగ్యము అనే ఆలోచనతో సంయుక్తంగా నిర్వహిస్తున్న,యోగ, వ్యాయామం, ఉదయం నడక, వాటికి పిల్లలు, పెద్దలు ఆసక్తి చూపుతూ, ఆరోగ్యంతో పాటు, మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందించుకుంటున్నారు. ఇవే కాకుండా కరాటే మాస్టర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు తెలపడం జరిగింది. ఇదే తరహాలో రామాయంపేట బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యం లో బ్యాడ్మింటన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కోచింగ్ కు నిజాంపేట్ మండలం నుండి యువతి యువకులు శిక్షణ పొందడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలు అన్ని ముందుండి నిర్వహిస్తున్న ఆరోగ్యమే మహాభాగ్యము సభ్యులందరికీ జిపి స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు.

## రైతుల కన్నీళ్లకు కారకుడైన వ్యక్తి కావాలో... సేవ చేస్తున్న వ్యక్తి కావాలో ఆలోచించండి



ప్రజాపక్షం/దుబ్బాక: దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఎన్నికల ప్రచారం రోడ్ షో ఉత్సాహంగా కొనసాగింది. నియోజకవర్గ పరిధిలోని రాయపోల్ మండలం అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రధాన వీధుల గుండా సాగిన రోడ్ షోలో, కార్నర్ మీటింగ్‌లో మక్తల్ ఎంఎల్ ఎ శ్రీహరి, దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరైన్నారు. ఈ సందర్భంగా మక్తల్ ఎంఎల్‌ఏ శ్రీహరి మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మనం ఎమైనా ఇవ్వాలనుకుంటే...మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అత్యధికంగా ఎంపీ స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి, బిఆర్ ఎస్ నాయకుల మాటలు ఎవరు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. బీసి సామాజిక వర్గంకు చెందిన నీలం మధుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మాట్లాడుతూ..రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో కాంగ్రెస్ హామిలు అమలుతో పేదలకు మేలు జరుగుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించాలని..మెదక్ ప్రాంత అభివద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కాబట్టి ప్రజలకు ఎలాంటి పని జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలవాలని సూచించారు.

## మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం



ప్రజాపక్షం/కొండపాక: రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మెదక్ గడ్డ పైన గులాబీ జెండా ఎగర వేస్తామని వైస్ ఎంపీపీ దేవి రవీందర్ అన్నారు.బుధవారం రోజున కుకునూర్‌పల్లి మండలంలోని లకుడారం గ్రామంలో టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవి రవీందర్ మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై 5 నెలల లోపే ప్రజలలో వ్యతిరేకత మొదలైందని అన్నారు.జూట మాటలు చెప్పే కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరుతూ కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి మెదక్ గడ్డ పైన గులాబీ జెండా ఎగర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ప్రచారంలో భారీగా బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/బెజ్జంకి: తెలంగాణ రాష్ట్ర రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా చెర్ల అంకిరెడ్డిపల్లి వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం,పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యకుడు మైల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి శానగొండ శ్రావణ్, బోనాల ఐలయ్య, మానాల శ్రీనివాస్, ప్రశాంత్, సందీప్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి



ప్రజాపక్షం/టేకుమట్ల: బీఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని సుబ్బక్కపల్లి,అంకుషాపూర్,సోమనపెల్లి,రామకృష్ణపూర్(వి),పంగిడిపల్లి,పెద్దంపల్లి, గుమ్మడవెల్లి కుందనపెల్లి,గ్రామలలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థి డా॥ సుధీర్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తి తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కొరకు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేసి కళ్యాణ లక్ష్మి ,అపర భగీరధుడై అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మించి రాష్ట్రం మొత్తం గోదావరి జలాలను పారించి భీళ్లు భారిన పొలలను పచ్చని మాగాణి చేసి అన్నపూర్ణ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు మన కేసిఆర్ అన్నారు.నేను అధికారంలో ఉన్నా లేకున్నా ఎప్పుడు మీ మధ్యనే ఉంటా ప్రతి కార్యకర్త కు అండగా ఉంటా ప్రజల ఇచ్చిన తీర్పు మేరకు ప్రజల తరుపున వారి సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, ఆకునూరి తిరుపతి, నెరెళ్ల శ్రీనివాస్,అది రఘు, వెంకటేశ్వర్లు,లింగారెడ్డి,ఉద్దమారి మహేష్, నరేష్, సధాకర్ పాల్గొన్నారు.

# మాదిగలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

**ప్రజపక్షం/వరంగల్ ప్రతినిధి:** మతం ఆదారంగా రిజర్వేన్లు అంగీకరించబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లా మామునూరు సమీపంలోని లక్ష్మి పురంలో జరిగిన సభలో మోడీ మాట్లాడుతూ ఇండియా కూటమి రాజ్యాంగ సూత్రాలకు విరుద్దంగా ప్రవర్తిస్తున్నదని, ఎస్సీ,ఎస్టీ, బీసీల రిజర్వేన్లను ముస్లింలకు పంచుతామని చెబుతున్నదని అన్నారు. మీ రిజర్వేన్లను ముస్లింలకు పంచితే మీరు ఊరుకుంటారా అని సభలో ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీల రిజర్వేన్లను లాక్కునే కుట్రను తము అడ్డుకుంటామని అన్నారు. అలాగే తాము మాదిగలకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. దళితులకు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేస్తున్నయని, తాము వారికి న్యాయం చేస్తున్నామని అన్నారు. 2014లో అధికారంలోకి వస్తే తెలంగాణ ముఖ్యమంత్రి దళితుడే అని చెప్పిన బీఆర్ఎస్ ముఖ్యమంత్రిని చేయలేదని అన్నారు. తాము ద్రౌపది ముర్ము, రామ్‌నాథ్ కోవింద్‌లను రాష్ట్రపతులుగా చేశామన్నారు. శరీరం రంగును బట్టి వివక్షత ప్రదర్శించడం సరికాదని, తాము ఆదివాసి బిడ్డ అయిన ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని చేస్తే కాంగ్రెస్ ఎందుకు వ్యతిరేఖించిందో ఇప్పుడు అర్థమవుతున్నదని, అమెరికాలో యువరాజు రాహుల్ గాంది మిత్రుడు శామ్ ఫిత్రోడా నల్లగా ఉండే వారు ఆఫ్రికా వారని అన్నారని, అది తనకు కోపం తెప్పించిందని అన్నారు. కుటుంబ పాలనపై ప్రజలు తిరగబడాలని అన్నారు.తెలంగాణ విభజన హామీలలో ప్రధానంగా వరంగల్‌కు చెందిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ,వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు, ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసినా దానికి తగ్గ సదుపాయాలపై సభలో మాట్లాడలేదు. ఈ సభలో వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం నాయక్, బీజేపి జాతీయ,రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంటా రవికుమార్, రావు పద్మ రెడ్డి, డాక్టర్ పగడాల కాలీ ప్రసాద్, ఎర్రబెల్లి ప్రధీప్ రావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





**మామునూరును పునరుద్దరించాలి : ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్**

మామునూరు ఏయిర్ ఫోర్టును పునరుద్దరించాలని సభలో వరంగల్ బీజేపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరారు. వరంగల్ అభివృద్దిపై బీజేపికి స్పష్టమైన వైఖరి ఉందని, వరంగల్‌లో టెక్స్‌టైల్ పార్కు కు అధిక నిధులు కేటాయించాలని కోరారు. అలాగే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు.

## మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ గ్రామ తాజా, మాజీ ఉప సర్పంచ్ మౌటం రమేష్ బిఆర్ఎస్ పార్టీని వదిలి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగడం కన్నా ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మౌటం రమేష్ తెలిపారు. వీరితో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు మౌటం రవి, మౌటం పోచెంధర్, కమలాపూర్ ఏకలవ్య సంఘం అధ్యక్షులు దేవరాజ్ రమేష్, ఉపాధ్యక్షులు దేవ రాజు, కుమారస్వామి లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో తవుటం రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, చరణ్ పటేల్, దేశిని ఐలయ్య గౌడ్, నాంపల్లి ప్రభాకర్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలో కరీంనగర్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకోసం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షుడు ఊరడి జైపాల్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్‌తో ప్రజలందరికీ న్యాయం జరుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలన్నారు. నమూనా ఇవిఎంలో చేతిగుర్తును చూపిస్తూ కరీంనగర్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అత్యధిక మెజారీటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు దేవరాజు శంకర్, నాయకులు స్వామి, మ్యాక రాజు, యాకుబ్, పెద్ద సంఖ్యలో మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** బల్దియా పరిధి ఖిలా వరంగల్ గ్రౌండ్ (మైదానంలో) వాకింగ్ చేస్తున్న నగర వాసులకు స్వీప్ 2024 కార్యక్రమం లో భాగం గా బుధవారం మెప్మా కు చెందిన ఆర్‌పిలు స్వయం సహాయక బృంద సభ్యులు అధికారులు వాకర్లకు ఓటు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఖుష్ మహల్ నుండి ఖిలా వరంగల్ గ్రౌండ్ వరకు మెప్మా సిబ్బంది చే ఓటరు అవగాహన ర్యాలీ కొనసాగింది. కళాకారులచే ఆలపించిన ఓటరు చైతన్య పాటలు వాకర్ల ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం వరంగల్ (తూర్పు) నియోజకవర్గ నోడల్ అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని 5 సంవత్సరాలకు ఒక సారి జరిగే ఎన్నికలు దేశ అభివృద్ధికి దిశా నిర్దేశ్యం చేస్తాయని ప్రతి ఒక్కరు తాము మాత్రమే పోలింగ్ ప్రక్రియ లో పాల్గొనకుండా ఇరుగుపొరుగు వారిని బంధువులను మిత్రులను శ్రేయోభిలాషులను భాగస్వాములను చేసి పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో టిఎంసి రమేష్, సిఓలు శ్రీలత రాజ కుమార్, ప్రవీణ్, సుజాత ఆర్పీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద లారీ ఢీకొని స్కూటీపై వెళ్తున్న మోరె బుచ్చయ్య (55) అనే వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన మోరె బుచ్చయ్య తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి గ్రామానికి తిరిగి వస్తున్నాడు. క్రాస్‌రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా హుస్నాబాద్ వైపు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న 108 అత్యవసర వైద్య సిబ్బంది అక్కడకు చేరుకుని మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా ఘటన స్థలానికి చేరుకున్న ములుకనూరు, వంగర ఎస్ఐలు సాయి బాబు, వెంకటేశ్వర్లు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు.

## ఎంపిగా సుధీరకుమార్‌ను గెలిపించాలి



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** నగరంలోని 2వ డివిజన్లో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ను గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ మాజీ ఎంఎల్‌ఏ వినయ భాస్కర్, సమన్వయ కమిటి సభ్యులు వర్ధన్నపేట ఇంచార్జీ ఎల్.వాసుదేవరెడ్డి, లలిత యాదవ్ ఆదేశాల మేరకు గుండ్లసింగారంలో కారు గుర్తు కు ఓటు వేయాలని కరపత్రాలు పంచుతూ బుధవారం పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పోరేటర్ రవి నాయక్, ఏఎంసి డైరెక్టర్ గనిపాక విజయ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు జన్ను రాజు,యూత్ అధ్యక్షులు శివకుమార్, పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేసింది మాజీ ఉపముఖ్యమంత్రి



**ప్రజాపక్షం/వేలేరు :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ధళితలను అభివృద్ధి పరచడంలో తెలంగాణ రాష్ట్రమాజి తొలిఉపముఖ్యమంత్రి స్టేషన్‌ఘన్‌పూర్ మాజీఎంఎల్‌ఏ డా.టి రాజయ్య మాదిగలకు చేసింది ఏమీలేదని వేలేరు మండలకాంగ్రెస్ నాయకుడు కొయ్యడ రాజు బుధవారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్‌పార్టీగ్రామశాఖఅధ్యక్షుడు మంతపురి రాజు ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కొయ్యడ రాజు మాట్లాడుతూ తెలంగాణతొలిఉపముఖ్యమంత్రి డా,టి రాజయ్య మాదిగలకు చేసింది ఏమీలేదని మాదిగలకు ధళిత బంధు ఇప్పిస్తానని ఒక్కొక్కరినుండి రెండు లక్షల రూపాయలు తీసుకొని మాదిగలను మోసంచేసిన రాజయ్య నీవొక మాదిగ బిడ్డవైయుండి మాదిగలను మోసం చేయడం నీకు సిగ్గు అనిపించడలేదాఅని ఎద్దేవాచేశారు నీవునిజాయితీపరుడవయ్యేదుంటే మాదిగలకు నీవు చేసిందేమిటోనని ప్రజలముందుకు రావాలని హెచ్చరించారు అలాగే పల్ల రాజేశ్వర్‌రెడ్డి వేలేరు మండలఅభివృద్ధి చేసింది ఏమీలేదని మీఇరువురు కడియం శ్రీహరి గూర్చి మాట్లాడే అర్హత మీకులేదని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్తి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు కార్యక్రమంలో మంతపురి రాజు,ఎంపిటిసి సంపత్,కొయ్యడ రాజు,మహెందర్,జల్తారి శ్రీనివాస్,అనిల్,శివరాత్రి రవిందర్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షం వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/బచ్చన్న-పేట:** మంగళవారం కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులకు తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం యంత్రాంగం తక్షణమే కదలాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు ఎంవీ రమణ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రాలిపోయిన మామిడి కాయలను, పడిపోయిన మామిడిచెట్లను పరిశీలించి మామిడి రైతులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ రైతులు రూ.10లక్షలకు పైగా నష్టపోయారన్నారు. తక్షణమే మామిడి తోట రైతులను ఆదుకోవడం కోసం ఎకరాకు రూ.1లక్ష ఆర్థిక సహాయం చేయాలన్నారు. పడిపోయిన మామిడి కాయలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ఆరుగాలం కష్టం చసి పండించిన వరి ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాలలో పోసి ఉన్న ధాన్యం పూర్తిగా తడిచిందని ప్రతి గింజకు మద్దతు దర కల్పించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు సుంచు విజేందర్, సీపీఎం రాష్ట్ర నాయకులు గబ్బెట రఘు పాల్, బుర్రి ప్రసాద్, సోమన్న, మల్లేష్, యాదగిరి, తదితరులు పాల్నొన్నారు.

## మాకు న్యాయం చేయండి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** భూమి కోనిస్తానని నమ్మబలికిన రఘునాథపల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మల్లాకపురం లక్ష్మయ్య గౌడ్ ఇదే రఘునాథపల్లి గ్రామానికి చెందిన పేర్నె పుష్ప అనే బాధితురాలి నుండి మోసపూరితంగా ఎవరికీ అనుమానం రాకుండా రూ.8లక్షలు తీసుకొని కిరికిరి ఉన్న భూమిని అప్పగించి బాధితులను ముప్పుతిప్పలు పెడుతూ ఆయనకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలుసని మీ దిక్కున్న చోట చెప్పుకోండంటూ ఇబ్బందులకు గురి చేస్తుండడం పట్ల వారు బుధవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి సార్ మాకు న్యాయం చేయడంటూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాధితురాలు పేర్నె పుష్ప భర్త బాలరాజ్ కుటుంబంతో కలిసిఎర్రటి ఎండలో నిలబడి వేడుకుంటున్నారు.రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య ఇదే గ్రామానికి చెందిన పేర్నె పుష్ప వద్ద నుండి ముందుగా రూ.5లక్షలు తీసుకొని కిరికిరి ఉన్న భూమిని ఆశ చూపించి మరో రూ.3లక్షలు కలిపి బాధితురాలు పుష్ప వద్ద నుండి మొత్తం రూ. 8లక్షలు తీసుకోవడం జరిగిందని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అట్టి భూమి ముందుగా కిరికిరిలో ఉన్న భూమి అని తెలియక బాధితురాలు మోసపోవడం జరిగింది. అయితే మాజీ వైస్ ఎంపీపీ మాటలు నమ్మి మోసపోయామని గ్రహించిన బాధిత కుటుంబ సభ్యులు పలు మార్లు తమ వద్ద తీసుకున్న రూ.8లక్షలు ఇవ్వమని మాజీ వైస్ ఎంపీపీని ఇంటికెళ్లి నిలదీయగా బాధితులను బెదిరింపులకు గురిచేస్తూ మీ దిక్కున్న చోట చెప్పుకోండంటూ బాధితుల పట్ల అసభ్యంగా మాట్లాడడం పట్ల బాధితులు రోడ్డు ఎక్కి కడియం శ్రీహరి సార్ మా కుటుంబానికి న్యాయం చేయాలంటూ వారు ఆవేధన వ్యక్తం చేస్తూ వేడుకుంటున్నారు. చూడాలి మరి కడియం సార్ న్యాయం చేస్తారో లేదో...

## దేశానికి మోడీ శ్రీరామరక్ష



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** దేశానికి నరేంద్రమోదీ శ్రీరామరక్ష అని బీజేపి ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల రామయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రామయ్య, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మండలంలోని కట్కూర్ గ్రామంలో, వీఎస్ఆర్ నగర్‌లో ఉపాధి హామీ పని వద్ద కూలీలను కలిసి అందరికీ మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోదీ మరోసారి పీఎం అవ్వాలంటే ఎంపీగా బూర నర్సయ్యను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో 107, 108 బూత్‌ల అధ్యక్షులు పల్లపు నర్సయ్య, బుల్లి ఐలయ్య, కార్యకర్తలు కోల భాస్కర్, గుజ్జుల బాలకృష్ణ, మహంకాళి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీసుల తనిఖీలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం సమీపంలో బుధవారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో రేగొండ నుంచి భూపాలపల్లికి వస్తున్న టీఎస్ 25 ఎఫ్ 3658 నెంబరు గల కారులో సుమారు రూ.1,10,000 డబ్బులు పట్టుబడినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఈ మొత్తానికి తగిన ఆధారాలు, పత్రాలు లేకపోవడం వల్ల జప్తు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రూ.50 వేలకు మించి డబ్బు తీసుకువెళ్తే దానికి సంబంధించిన రసీదులు వెంట తీసుకురావాలని సూచించారు. లేని పక్షంలో ఆ మొత్తం జప్తు చేయబడుతుందని తెలిపారు.



## దేశంలో మోడీ రాష్ట్రాలపై నియంతృత్వం ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** దేశంలో ప్రధానమంత్రి మోడీ పాలన రాష్ట్రాలలోనూ ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారని ఇలాంటి మతతత్వమైన బిజెపి పార్టీని అన్ని రాష్ట్రాలలోనూ ప్రజలు ఓడించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారం ప్రతినిధి గాదర్ల అశోక్, సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమారులు అన్నారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ దేశాన్ని ఆర్థిక ఊబిలో కి నేడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, జిల్లా నాయకులు అప్పం కిషన్, మాది జెడ్పీటిసి ఓరం సమ్మయ్య, చిట్యాల ఎంపీటీసీ దబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్, ఎండి రాజు మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ గ్యారంటీల్లో పేదల అజెండా లేదు

**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి:** మోదీ గ్యారంటీల్లో పేదల అజెండా లేదని, ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు అన్నారు. ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కావ్య గెలుపును కాంక్షిస్తూ ఎల్‌బినగర్, శాంతి నగర్ ప్రాంతాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి మస్క సుధీర్, కేయూ జాక్ సీనియర్ నాయకులు దుర్గం సారయ్య, ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా నేతలు అజ్జు, వెంకటేష్, సాజిద్, జాఫర్, మురళీ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారహస్త్రంగా మారిన భూపాలపల్లి రైల్వే లైన్

**ప్రజాపక్షం/ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** గత కొన్ని సంవత్సరాలుగా భూపాలపల్లి రైల్వే లైన్ తెప్పిస్తామని రాజకీయ పార్టీల నాయకులు ఈ అంశాన్ని ప్రచార హస్తంగానే వాడుకుంటున్నారు. గత ప్రభుత్వం కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే భూపాలపల్లి రైల్వే లైన్ వేయిస్తానని అప్పుడు ఎన్నికల్లో పొందుపరిచారు. దానికి ఇప్పటివరకు మోక్షం కలగలేదు. 2024 ఎంపీ ఎన్నికల్లో భూపాలపల్లి రైల్వే లైన్ అంశాన్ని మాత్రం పాలకులు ప్రచార హస్తంగానే మార్చుకున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం అట్లాగే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలేకపోయింది. పారిశ్రామిక ప్రాంతమైన భూపాలపల్లి రైల్వే లైన్ అంశాన్ని ప్రతిసారి కేవలం రాజకీయ పార్టీలు వాడుకోవడం పరిపాటిగా మారింది. ప్రస్తుత బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ సైతం నన్ను వరంగల్ ఎంపీగా గెలిపిస్తే భూపాలపల్లి రైల్వే లైన్ వేయిస్తానని మరొకసారి తన ప్రచారంలో చెబుతున్నాడు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సైతం నన్ను ఎంపీగా గెలిపిస్తే భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కారిడారుగా మారుస్తానని అట్లాగే భూపాలపల్లి రైల్వే అంశాన్ని కూడా ప్రస్తావించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో అప్పటి హనుమకొండ ఎంపీగా ఉన్న బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న హయాంలో భూపాలపల్లి రైల్వే లైన్ అంశం సైతం ప్రస్తావించడం జరిగింది. మాటల వరకేనా ఏమైనా ముందుకు కదిలేనా మరి ఈ ప్రాంత ప్రజలు ఇప్పటికైనా భూపాలపల్లి రైల్వే లైన్ అంశం కొలిక్కి వచ్చేనా లేదా ప్రచార అస్త్రంగానే మిగిలిపోనుందా అని ప్రజలు చర్చించుకుంటున్నారు..



## విద్యుత్ షాక్‌తో దుక్కిటేద్దు మృతి



**ప్రజాపక్షం/చిట్యాల:** విద్యుత్ షాక్ తో దుక్కిటేద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని గోపాలపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆరెపెల్లి నర్సయ్య అనే రైతు దుక్కిటేద్దు బుధవారం మేతకు వెళ్లిన క్రమంలో అక్కడ మంగళవారం రాత్రి గాలి వానతో కురిసిన వర్షానికి గ్రామ శివారులో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉండగ ఒక దాని వద్ద 11 కెవి విద్యుత్ వైర్ల నుండి ట్రాన్స్ఫార్మర్లకు కరెంటు సరపరవ ఒక విద్యుత్ తీగ తెగిపడడంతో అటుగా వెళ్లిన ఎద్దు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు ఆరెపెల్లి నర్సయ్య తెలిపారు. ఎద్దు విలువ రూ.70 వేల విలువ ఉంటుందని తనకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు విద్యుత్ దికారులను వేడుకున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు అదే ప్రదేశంలో ఒక కాడెద్దు, ఐదు బర్లు కూడ కరెంటు షాక్ కు గురి కావడం చాల బాధకరమని గ్రామస్తులు తెలిపారు. అలాగె పక్కపక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను గ్రామప్రక్కనె కాకుండ వ్యవసాయ బోరు బావుల సమీపానికి తరలించాలని గ్రామస్తులు కరెంటు అదికారులను కోరారు.

## బిజెపి,బిఆర్ఎస్ ప్రజల్ని మోసం చేశాయి



**ప్రజాపక్షం/చిట్యాల:** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని, పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఎంఎల్‌ఏ జీఎస్సార్ భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలంలోని ఎంపీటీసీ కేంద్ర గ్రామాలయిన అందుకుతండ, నైన్పాక, జడల్పేట, ఒడితల, గోపాల్పూర్, చల్లగరిగ, జూకల్, తిర్మలాపూర్, నవాబుపేట, చిట్యాల 10 గ్రామాలల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ గండ్ర సత్యనారాయణ రావు పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలతో హాజరై అనంతరం ఆయా గ్రామాల సమావేశాలలో మాట్లాడుతూ పదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేస్తే రాజ్యాంగాన్ని మార్చుతారని, రిజర్వేషన్లు మార్చే కుట్ర జరుగుతుందన్నారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరాగాంది జైలుకు వెళ్లారని, రాహుల్ గాంధీ ది త్యాగాల కుటుంబమని గుర్తు చేశారు. ఈ సమావేశాలల్లో ఆర్ న్ అర్ ట్రస్టు చైర్మెన్ కట్టంగూరి రామ్ నర్సింహారెడ్డి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఇన్చార్జి ఏకు రవీందర్ తిరుపతిరెడ్డి కాత్రేవుల సాయిలు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రచారం



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం బుచ్చంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కాటూరి నాగయ్య అధ్యక్షతన సమావేశం జరుగగా ముఖ్య అతిథిగా మాజీ ఆత్మ చైర్మన్ పగిడిపెల్లి వెంకటేశ్వర్లు హాజరై గ్రామస్తులతో మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీని మన అభ్యర్థి అయినటువంటి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్యారెంటీ కార్డులో పొందుపరచినటువంటి అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను అందిపుచ్చుకొని కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఏదైతే అధికారంలోకి తీసుకొచ్చిండ్రు అదే రీతిలో దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి మన రాహుల్ గాంధీ ని ప్రధానిని చేసుకున్నట్లయితే పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ముందు చూపుతో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రధాన కార్యదర్శి రాసకొండ సోమయ్య, ఎంపెల్లి సమ్మయ్య పల్లె శోభన్ గడ్డం శ్రీహరి, జంగం బాను, పన్నాల కొండల్ రెడ్డి, పూజారి, యాకాంతం, బంటు రాములు, ఎడ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన ఇసుక లారీలకు రూ.21500 జరిమానా

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలం ఎన్‌హెచ్ 163 పై బుధవారం. సాయంత్రం ఏటూరు నాగారం ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలను అధిక్రమించి రోడ్డుపై నిలిపిన 26 ఇసుక లారీలకు 21500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ ప్రసాద్ వాహనదారులతో మాట్లాడుతూ మళ్లీ ఇటువంటి చర్యలు పునరావృతం కాకూడదని వాహనదారులను హెచ్చరించారు.సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన, ట్రాఫిక్కు అంతరాయం కలిగేలా రోడ్లపై పార్కింగ్ చేసిన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని లారిడ్రైవర్లకి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ ప్రసాద్ వెంట, కానిస్టేబుల్ శ్రీనివాస్, గోపి, టిఎస్ఎస్‌పి సిబ్బంది పాల్గొన్నారు.



## కడియం కావ్య కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/వేలేరు:** నేడు వేలేరు మండలంలోని పీచర గ్రామంలో వరంగల్ కాంగ్రేస్ పార్టీ ఎంపి అభ్యర్థి కడియం కావ్య కార్నర్ మీటింగ్‌ను జయప్రదం చేయాలని వేలేరు మండలకాంగ్రేస్‌పార్టీ ఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి బుధవారం వేలేరు మండలంలోని పీచర గ్రామంలోని గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు ఈనెల 13 న జరిగే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ నుండి కడియం కావ్య బరిలో ఉన్నందున పీచర గ్రామంలో కడియం కావ్య కార్నర్ మీటింగ్ ఉన్నందున మండలప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలిని కోరారు కార్యక్రమంలో గ్రామశాఖఅధ్యక్షుడు మంతపురి రాజు, ఎంపిటిసి జల్తారి సంపత్, కొయ్యడ రాజు, మహెందర్, జల్తారి శ్రీనివాస్, అనిల్, శివరాత్రి రవిందర్, సమ్మయ్య తదితరలు పాల్గొన్నారు.

## ప్రజలను మభ్యపెడుతున్న పాలకవర్గాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అమలు చేయని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న పాలకవర్గాలను ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్‌లో భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ కమిటి సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజ సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటి సభ్యులు జన్ను రమేష్, దామ సాంబయ్య, డివిజన్ కమిటి నాయకులు కుక్కల యాకయ్య, బండారి మల్లేషం, సురేష్, రాఘవయ్య, స్వరూప, ప్రమీల, రాజేష్, కాజా దేవమ్మ, సుభద్ర, జ్యోతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బగలాముఖీ నామస్మరణతో మార్మోగిన శక్తిపీఠం పరిసరాలు..

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా బుధవారం బగలాముఖీ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వేదపండితులు భరద్వాజ శర్మ, గంగవరం ఆంజనేయశర్మ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారికి హరిద్రార్చన, అభిషేకం, బగలా అష్టోత్తర శతనామార్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం, మంగళనీరాజనంతో పాటు ప్రత్యేక పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగినది. అమ్మవారికి పసుపుతో అర్చన చేసి పసుపు రంగు వస్త్రులు, హరిత వర్ణ పుష్పాలతో విశేష అలంకరణ చేసి నానావిధ ఫలాలతో నైవేద్యం సమర్పించడం అమావాస్య పర్వదినం సందర్భంగా బుధవారం శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, వేదపండితులు గంగవరం ఆంజనేయశర్మ, భరద్వాజ శర్మ చేతులమీదుగా బగలాముఖీ మహా మంత్ర హావనము క్రతువును నిర్వహింపజేసీ, భక్తులకు అమ్మవారి హావనహోమబస్వంతో పాటు తీర్థప్రసాదాలను కూడ అందజేశారు. సోమవారం అరుదుగా వచ్చే సోమవతి అమావాస్య సందర్భంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి శివ్వంపేట బగలాముఖ శక్తిపీఠంలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. " ఐం బగలంబాయై నమః " అంటూ భక్తుల జయ, జయ ద్వనులతో బగలాముఖీ శక్తిపీఠం ఆలయ పరిసరాలన్నీ బగలాముఖీ నామస్మరణతో శక్తిపీఠం పరిసరాలన్నీ మార్మోగిపోయాయి అమావాస్య పర్వదినం సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు బుధవారం జోగిపేట పట్టణానికి చెందిన స్వర్గీయ రంగ రాములు గుప్త చంద్రకళ దంపతుల జ్ఞాపకర్థం జోగిపేట మున్సిపల్



కౌన్సిలర్ రంగ సురేష్ గుప్త గీతమ్మ దంపతులు, రంగ శ్రీకాంత్ గు జయశ్రీ దంపతుల ఆధ్వర్యంలో రంగ సాయిరాం గుప్త, నవీన్ గుప్త, శ్రీపాద గుప్త, రజిత గుప్త తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. అన్నదానం నిర్వహించిన సురేష్ గుప్త, శ్రీకాంత్ గుప్త కుటుంబ సభ్యులను అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, అభినందించారు.

## ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసుల సహకారంతో కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తారు. ఇప్పటికే చేరుకున్న కేంద్ర బలగాలకు తోడు సర్కిల్ కేంద్రాల పరిధిలోకి అదనపు బలగాలతో ఎన్నికలు నీవహించాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్, మహబూబాబాద్ డిఎస్పీ ఎన్.తిరుపతి రావు, ఏఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, సీఐలు, ఎస్ఐ లు, అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల వీడియో సమావేశం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** ఈ నెల 13 జరగనున్న హెచ్.ఓ.పి ఎన్నికలకు సంబందించిన పోలీసు అధికారుల వీడియో సమావేశం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆద్వర్యంలో నిర్వహించారు. యస్. హెచ్. ఓలు తమ ఏరియాల్లో గల క్రిటికల్ నార్మల్ పోలింగ్ స్టేషన్‌లను ప్రత్యేకంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించరు. గత ఎన్నికలలో అల్లర్లు సృషించిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలింగ్ డేకు ముందు రోజు 48 గంటల పాటు తమ తమ ఏరియాలలో గల వైన్ షాప్స్ లేట్ నైట్ దాబాలు క్లోజ్ చేయించాలని ,ఇంటింటి ప్రచారాలు , క్యాంపినింగ్ వెహికల్స్ తిరగకుండా చూసుకోవాలన్నారు. ఏలాంటి రాజకీయ పార్టీలకు సంబందించిన హోర్డింగ్స్ ప్లెక్సిలు, బ్యానర్లు లేకుండా చూసుకోవాలన్నారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం మనకు అందించిన మహా ఆయుధం ఓటు హక్కు ప్రజాస్వామ్య రక్షణ కొరకు మీ ఓటు విలువైన ఓటు వేసి ప్రజాస్వామ్య రక్షణలో మీ వంతు బాద్యత పోషించాలన్నారు.

## కెసిఆర్ సభకు తరలి వెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు

**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు రామా గౌడ్ ఇంచార్జ్ శ్రీనివాసరావు సిడిసి మాజీ చైర్మన్ దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నర్సాపూర్ కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిబిసి మాజీ చైర్మన్ దుర్గారెడ్డి, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, మాజీ ఎంపీపీ రుద్రప్ప, జిల్లా టిఆర్ఎస్ నాయకులు మహిపాల్ రెడ్డి, చీలుముల రాజీవ్ రెడ్డి, కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్ కుమార్, చల్లా శ్రీనివాస్, మంగల్ పర్తి శ్రీకాంత్, మాజీ కోఆప్షన్ రహీం, కొండల్ రెడ్డి, సాయ గౌడ్, కుదుబొద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రతాప్ గౌడ్, విఎస్ఎల్ఆర్ యువసేన అధ్యక్షులు మహబూబ్, మహేష్ గౌడ్, సారా కిషోర్ గౌడ్, గౌ రెడ్డి బెంద్ది రాజయ్య, సంగప్ప, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/గీసుకొండ:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని శాయంపేట, గీసుకొండ ఎంపీటీసీ పరిధిలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని మరోసారి ఎన్నికల్లో మాయ మాటలతో మళ్లీ ఓటు అడగటానికి మన ముందుకు వస్తున్న వారిని నిలదీయాలన్నారు. ప్రజలకు మేలు చేసే కాంగ్రెస్‌ని పట్టుదలతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీ హామీలు అమలులో చిత్త శుద్ధితో ఉందన్నారు. కావున రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు



వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య, ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకట స్వామి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి చాద కొమురా రెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ కోమల, మాజీ సర్పంచ్ రాజబోయిన రజిత, బిక్షపతి, జావిద్, భరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతనిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషనర్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి పినాక చంద్రఘోష్‌ను మినర్వ టూరిజం హటల్ వద్ద సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి మర్యాద పూర్వకంగా కలిసారు. బుధవారం మినర్వ హోటల్‌లో వద్ద కలెక్టర్ మనుచౌదరి మర్యాద పూర్వకంగా పుష్పగుచ్చం అందచేశారు. రామగుండం నుండి హైదరాబాద్‌కు రోడ్డు మార్గంలో వెళ్తున్న క్రమంలో మినర్వ హోటల్‌లో తేనిటి విందు స్వీకరించి కాసేపు విశ్రాంతి తీసుకొని హైదరాబాద్‌కు తరలివెళ్లారు. అడిషనల్ డిసిపి మల్లారెడ్డి, నీటిపారదల ఈఎన్‌సి హరేరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మధును భారీ మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:** కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని చెట్ల గౌరారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, మెట్టు బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీహరి గౌడ్,నరేన్ రెడ్డి, నరసయ్య, అశోక్, ప్రభాకర్ రెడ్డి, యువకులు నాయకులు పాల్గొన్నారు.

## త్వరలోనే శ్రీకృష్ణ జన్మస్థలంకు కెసిఆర్....

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి హరీశ్‌రావులు త్వరలోనే శ్రీకృష్ణ జన్మస్థలానికి వెళ్తారని మెదక్ బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక్ ఏడుపాయల దేవాలయానికి ఎన్ని నిధులు కెటాయించి అభివద్ధి చేశారో చెప్పాలని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాకలో డబ్బులు పంచి గెలిచారని డిసిపి రాధాకిషన్ స్వయంగా తెలిపారని,ఒకవేళ డబ్బులు పంచలేదని వెంకటేశ్వర దేవాలయానికి కెసిఆర్,హరీశ్‌రావులు వచ్చి ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లాలో తనలాంటి వందలాది మంది జీవితాలను ఆగం చేసిండని తెలిపారు. కెసిఆర్ పదేండ్లు ఎంపిగా గెలిచి పార్లమెంట్‌లో రెండు శాతం అటెండెన్స్ కూడా లేదని తెలిపారు. కెసిఆర్ సంస్కారవంతంగా మాట్లాడాలని లేకపోతే తాను ఎలా మాట్లాడుతారో అలాంటి మాటలు తనకు కూడా వచ్చని మండిపడ్డారు. తెలంగాణ సాధించడానికి ఎంతోమంది త్యాగాలు చేశారని ఆ త్యాగాలపైన కెసిఆర్ భోగాలు అనుభవిస్తున్నారన్నారు.

**ఆర్యవైశ్య సంఘ నాయకులు,మహిళలు బిజెపిలో చేరిక...**

సిద్దిపేట పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో బుధవారం పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘనాయకులు, మహిళా నాయకురాళ్లు నిజామాబాద్



ఎంఎల్‌ఏ సూర్యనారాయణ, మెదక్ బిజెపి పార్టీ ఎంపి అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సమావేశంలో చీకోటి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్‌రెడ్డి,బాలేష్ గౌడ్, విద్యాసాగర్,రాంచందర్‌రావు,ఉపేందర్, కొత్తపల్లి వేణుగోపాల్,బైరి శంకర్, వెంకటేశం, నరేశ్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కు షాక్ కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం/కౌడిపలి:** బుధవారం ధర్మసాగర్ గ్రామం నుంచి బిఆర్ఎస కార్యకర్తలు నాయకులు సుమారు 50 మంది గ్రామ శాఖ అధ్యక్షుడు గోవిందపల్లి రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ ఇంచార్జ్ రాజిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ యాదవ రెడ్డి .నాయి బ్రాహ్మణ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు స్వామి, వార్డు మెంబర్ హెంలా కార్యకర్తలు రమేష్, రాము లక్ష్మణ్, ప్రదీప్ గౌడ్, నరసింహులు గౌడ్, రాయగిరి గౌడ్, పవన్, ప్రతీప్ వారిలో ఉన్నారు. అలాగే వెనమకన్న గ్రామం నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కూడా కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. చేరిన వారిలో రెడ్డి నర్సింలు, విజయకుమార్, సాకలి వెంకటయ్య, బాలరాజ్, వార్డ్ మెంబర్ రెడ్డి, రమేష్, సర్జన రాములు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కైత లక్ష్మణ్, మాజీ సర్పంచ్ జాజాల ప్రకాష్, రాములు, కాజీపేట కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** మంచి నీటి సమస్య పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఏ ఒక్క పూట కూడా ప్రజలకు మంచి నీటి సమస్య లేకుండా చూడగలినమన్నారు. ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ పెట్టి సింగూరు నుంచి సురక్షంగా మంచినీటి సౌకర్యం కల్పించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుంచి నీటీ సరఫరా అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. గడిచిన మూడు రోజుల నుండి సంగారెడ్డి నియోజవర్గంలో మంచి నీళ్ల సమస్య ఏర్పడిందన్నారు. సంగారెడ్డి, సదాశివపేట, పట్టణాల ప్రజలు గ్రామాల ప్రజలు మంచినీళ్లు లేక దాహార్తితో అలమటిస్తున్నారు.



మిషన్ భగీరథ పథకం ద్వారా సింగూరు ద్వార వచ్చిన నీటిని రాకుండా చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మల్లి నీటి సమస్య విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణం .నీటి సరఫరా సమస్యను పరిష్కరించాలని మేము, అధికారం అడిగిన సరైన స్పందిన రావడం లేదన్నారు. మంచి నీటి సరఫరా పునరుద్దీకరణ కోసం మేము ప్రజల తరపున పోరాటం చేయడానికి నిర్ణయించుకున్నామన్నారు. నీటి సమస్యను పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు.